# ఫకీరు సాహెబ్

వీరు పొడువాటి చొక్కా, లుంగీ ధరించి తలపాగాచుడతారు. ఒక పళ్లెంలో చిలుము పెట్టుకొని అందులో నిప్పలు వేసుకొని అందులో సాంబ్రాణి వేసి దుకాణాలలో ఇళ్లలో ఖురాను పఠించుచు, పొగ వేస్తూవుంటారు. వీరి ప్రార్థనలో దేవుడు అందిరినీ కరుణించాలని అందరూ సుఖంగా ఉండాలనీ కోరుకుంటారు. వీరి బృందంలోని సభ్యులు మొత్తం నలుగురు ఉంటారు. హిందూ ముస్లిం, అని బేధం లేకుండా అందరి దుకాణాలకు, ఇళ్లకు వెళ్లి సాంబ్రాణి ధూపం వేసి దీవిస్తూ ఉంటారు. ఎవరికి తోచినది వారు పారితోషికాన్ని పళ్లెంలో ఉంచుతారు.

ఫకీరు సాహెబ్‌లు కొందరు వారివద్దఉన్న “కిర్మన్” త్రిప్పచున్నప్పుడు “కిర్ కిర్” అని శబ్దం వస్తుంది. వీరు ముగ్గురు నలుగురు కలసి పాటలుపాడుచూ గ్రామస్థులను దీవించుచూ తిరిగెదరు. ఉర్దూ, తెలుగు కలగలిపిన వీరి పాటలు జీవిత సత్యము తెలియచేయును. వీరు పెద్ద తలపాగా, పెద్ద అంగరకా, లుంగీ ధరిస్తారు.

ఫకీరు సాహెబ్‌ల కళారూపం వల్ల హిందు, ముస్లింల ఐక్యత ఒకరి మతంపట్ల మరొకరికి గౌరవం పెరుగుటకు అవకాశం కలుగుతుందని చెప్పటలో అతిశయోక్తి లేదు.